# కర్నూలు | నంద్యాల
# వార్త

17 జనవరి , 2025 | శుక్రవారం | పేజీలు 4


## బిజెపిలోకి వలసలు..!



**ఆదోని, జనవరి 16, ప్రభాతవార్త**

ఆదోని నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి నేతృత్వంలో బిజెపి పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతున్నాయి. గురువారం హైదరాబాదు నగరంలోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి నివాసంలో మండలంలోని చిన్న పెండేకల్లు గ్రామ సర్పంచ్ భర్త వైసిపి మండల నాయకుడు చిలుక జయరాం పలు కుటుంబాలతో కలిసి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి బిజెపి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి వాల్మీకి మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీల పార్టీగా పేరుగాంచిందని పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రమశిక్షణ గల పార్టీగా బిజెపి పేరు ప్రఖ్యాతలు పార్టీకి దక్కాయన్నారు. బిజెపిలో ఉన్న ప్రతి కార్యకర్తకు తప్పకుండ న్యాయం జరుగుతుందని రాబోయే మంచి రోజుల కోసం వేచి ఉండాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందన్నారు. రాజకీయాల్లో పెత్తందారీ వ్యవస్థకు చరమగీతం పాడేరోజులు పుంజుకొస్తున్నాయని, బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో రోజురోజుకు చైతన్యం పెరిగిపోతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే పార్థసారథికి శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బోయ శాంత భర్త సింహం నాగేంద్ర, కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ భర్త వెల్లాల మధుసూదన్ శర్మ, సర్పంచ్ చంద్రశేఖర్, కౌన్సిలర్ చిన్న, మాజీ సర్పంచ్ వీరారెడ్డి, కల్లుపోతుల సురేష్, దిబ్బనకల్ రంగన్న, వాల్మీకి దేవేంద్రలు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలలో ప్రథమస్థానంలో వృషభరాజములు

**: ప్రథమస్థానంలో నిలిచిన వృషభరాజములకు రూ.50వేలు బహుమతి అందజేసిన ఎంపి బైరెడ్డి శబరి**

**పగిద్యాల, జనవరి 16, ప్రభాతావర్త**

నంద్యాల జిల్లా పగిద్యాల మండలం పడమర ప్రాతకోటలో వెలసిన శ్రీనందీశ్వర, కాశీవిశ్వేశ్వరస్వాముల వారల సంక్రాంతి తిరుణాల సందర్భంగా అంతరాష్ట్రస్థాయిలో వృషభరాజముల న్యాక్యాటగిరి పోటీలను టిడిపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి ప్రారంభించారు. విజేతలకు నగదు బహుమతులను నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి దాతలు బుధవారం రాత్రి నగదు బహుమతులను అందజేశారు. నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల బొరెడ్డి కేశవరెడ్డికి చెందిన వృషభరాజములు 20నిముషాలకు 4023.10అడుగుల దూరం బండను లాగి ప్రథమస్థానంలో నిలిచింది. నంద్యాల జిల్లా గుంపరమానుదిన్నె హరికరెడ్డి, కొత్తపల్లె, భాస్కర్‌కు చెందిన వృషభరాజములు 316.06 అడుగుల దూరం లాగి రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. కర్నూలు జిల్లా పి.రుద్రవరం వరలక్ష్మిగౌడుకు చెందిన వృషభరాజములు 2738.03 అడుగుల దూరం లాగి మూడవ స్థానంలో నిలిచాయి. మొదటి బహుమతి రూ. 50వేలు (దాత: నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి) రెండవ బహుతి రూ. రూ. 30వేలు (దాతలు : టిడిపి రాష్ట్రప్రధానకార్యనిర్వాహకార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, కర్నూలు గ్రీన్‌సిటి చందన) మూడవ బహుమతి రూ. 20వేలు (దాత చెరుకూరి అశోకరత్నం విశ్రాంత వ్యవసాయసహాయ సంచాలకులు, అశోక గ్యాస్ఎసెన్సీ నందికొట్కూరు ) ఈ కార్యక్రమంలో బైరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్గనైజర్లు దండు వారి రామనాయుడు, మిద్దె పెద్ద మునిస్వామి, అల్లిహుసేన్, యర్రం అమర్‌నాథరెడ్డి, పులికంటి లక్ష్మన్న హమాలి స్వాములు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక మాఫియాను.. అరికట్టేది ఎవరు..!?

- నియోజకవర్గ సరిహద్దులు దాటితే రూసుం చెల్లించకతప్పదు
- ఉచిత ఇసుక అంటునే ట్రాక్టర్ యాజమానుల నుంచి దోపిడి
- రాత్రివేళ సమయంలో ఐచర్ టిప్పరులతో తరలివెళ్తున్న ఇసుక మాఫియా..
- పేదవారి సొంతింటి నిర్మాణానికి ఇసుక మాఫియాతో.. కాసుల వర్షం



**రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద కుటుంబాలకు సామాన్యమైన ప్రజలకు అన్ని రంగాల వారికి ఉచితంగా ఇసుకను సరఫరా చేసే విదంగా ప్రభుత్వం చొరవ తీసుకుం టుంది. ఈ నేపధ్యంలోనే కొందరు అక్రమార్కులు ఇసుక ట్రాక్టరుల నుంచి కొత్త తరహా దందాను కొనసాగించేందుకు ప్రారంభించారు. జిల్లా సరిహద్దుల నంచి నియోజకవర్గాల సరిహద్దులోకి ఇసుక ట్రాక్టర్ వచ్చిందంటే వెంటనే అక్రమార్కులకు రూసుం చెల్లించాల్సిందే నని ముక్కుపిండి వసూలు చేస్తున్న సంఘటన చోటు చేసుకుంది.**

**ఆత్మకూరు, జనవరి16, ప్రభాతవార్త:**

గత వారం రోజుల క్రితం ఆత్మకూరు పట్టణంలో నదికొట్కూరు - శ్రీశైలం నియోజకవర్గం సరిహద్దులో దాదాపు 10 ఇసుక ట్రాక్టరులను జాతీయ రహదారిపై నిలిపివేసి తప్పని సరిగ్గా మాకు రూసుం చెల్లించాలని హుకుం జారీ చేయడంతో ఒకొక్క ట్రాక్టర్ నుంచి రూ.500ల నుంచి రూ.1000వరకు అక్రమాలకు పాల్పడుతున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉపాధి కోసం ట్రాక్టరులను పెట్టుకున్న యాజమానులు బ్రతుకు తెరువు కోసం రాత్రి పగలు కష్టపడి ఒక ట్రాక్టర్ ఇసుక రూ.4వేలు కొనుగోలు చేసే విదంగా విక్రయాలు జరుగుతున్నాయి. కొందరు ఇసుక మాపియా అక్రమార్కులు ట్రాక్టర్, టిప్పరుల యాజమానుల దగ్గర ప్రతిరోజు వసూలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఈ విషయం ఆత్మకూరు పట్టణంలో గత నాలుగు రోజుల నుంచి హాట్‌టాపిక్‌గా మారింది. నందికొట్కూరు నియోజకవర్గం నుంచి వస్తున్న ట్రాక్టరులను ఆపడంతో యాజమానులు నంద్యాల, పార్లమెంట్ ఎంపి, జిల్లా కలెక్టర్, ఎస్పీ దృష్టికి ఈ విషయాని తీసుకెళ్లి ఆలోచనలు ట్రాక్టర్ యాజమానులు ఉన్నట్లు గుసగులు వినిపిస్తున్నాయి. ఏదిఏమైన్నప్పటికి బ్రతువు తెరువు కోసం వస్తున్న వ్యాపారుల నుంచి ఇసుక మాఫియా అక్రమార్కులు జోబులు నింపుకుంటున్న విషయాని ప్రజా పాలకులు, అధికారులు, దృష్టిలో ఉంచుకోని పేదవారి కొత్త ఇంటి కళ నిర్మాణానికి ఉచితంగా ఇసుకను సరఫరా చేసే విదంగా చొరవ తీసుకోవాలని పలువురు లబ్దిదారులు వాపోతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి ఇసుక డంప్ యార్డులను టెండరింగ్ పూర్తి చేసుకున్న నేపధ్యంలో అతి త్వరలోనే శ్రీశైలం నియోజకవర్గంలో ప్రభుత్వం ద్వారా ఇసుక డంప్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇసుక నియోజకవర్గ స్థాయిలో పేదవారికి అన్ని విదాలుగా అందించే విదంగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టనుంది. ఏదిఏమైన్నప్పటికి రాత్రిపగలు తేడా లేకుండా అక్రమ వసూలకు పాల్పడుతున్న అక్రమార్కులను అరికట్టాల్సిన బాద్యత ఎవరి పై ఉందని పలువురు ప్రజానీకం ప్రశ్నించుకుంటున్నారు. నియోజకవర్గంలో అక్రమ వసూలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచుతారా లేక దందాను కొనసాగిస్తారా అనే విషయంపై వేచి చూద్దాం.

## ఆలూరు అభివృద్ధికి తోడ్పాటునందించండి..

**- మంత్రి టిజీ భరత్‌ను కోరిన ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్**



**ఆలూరు, జనవరి 16, ప్రభాతవార్త**

ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు నందించాలని రాష్ట్ర పరిశ్రమల, వాణిజ్య, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజీ భరత్‌ను ఆలూరు తెదేపా ఇంచార్జ వీరభద్రగౌడ్ కోరారు. ఈ సందర్భంగా గురువారం కర్నూలులో స్టేట్ గెస్ట్‌హౌస్ నందు మంత్రి టిజీ భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషా, ఎస్‌పి బింధుమాధవ్‌లు జిల్లాలోని ముఖ్య శాఖల అధికారులతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మంత్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలూరు ఇంచార్జ వీరభద్రగౌడ్ జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషా, డిఈఓ శ్యాముల్‌పాల్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు.



## అసలుకు భరోసా.. భవిత కులాసా.!

- బాలికలు, మహిళల కోసం పోస్టల్ పథకాలు
- మార్చి 31వ తేదీ వరకు అవకాశం
- విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్న పోస్టల్ శాఖ అధికారులు




**హాలహర్వి, జనవరి16, ప్రభాతవార్త;**



బాలికలు, మహిళల ఆర్థిక పురోగతిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా పొదుపు పథకాలను ప్రవేశపెట్టింది. బాలికలకు సుకన్య యోజన పథకం, మహిళలకు మహిళా సమ్మర్ సేవింగ్ సర్టిఫికెట్ పథకాన్ని అమలు చేస్తోంది. పొదుపు చేసిన సొమ్ముకు భద్రతతో పాటు ఈ రెండు పథకాలు బాలికలకు, మహిళలకు భరోసానిచ్చేవిధంగా ఉన్నాయి. మహిళా సమ్మాన్ సేవింగ్ పథకంలో అప్పుడే పుట్టిన బిడ్డల నుంచి మహిళలందరూ ఈ పథకంలో చేరేందుకు అవకాశం కల్పించింది. 2025 మార్చి 31వ వరకు మాత్రమే అమలుల్లో ఉండే పథకంపై అవగాహన కల్పించేందుకు డ్రైవ్‌లు నిర్వహించేందుకు తపాలాశశఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ పథకంలో రూ.1000 నుంచి రూ.2 లక్షల వరకు డిపాజిట్లు చేసే అవకాశం ఉంది.

**- వన్ టైం సేవింగ్స్ స్కీం**

మహిళలు సమ్మాన్ సేవింగ్స్ పథకం వన్ టైం సేవింగ్స్ స్కీంగా కొనసాగుతోంది. గరిష్ట మొత్తానికి రూ.2 లక్షలు లోబడి ఎన్ని ఖాతాలైనా తెరిచే అవకాశం కల్పించింది. ఇప్పటికే పోస్టల్ ఖాతా ఉంటే కనీసం మూడు నెలల విరామంతో మళ్లీ ఖాతా తెరవవచ్చు. సేవింగ్స్ ఖాతా ప్రారంభించిన తేదీ నుంచి రెండు సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత మెచ్యూరిటీ కింద డబ్బులు డ్రా చేసుకునే అవకాశం ఉంది. వడ్డీ రేటు మాత్రం యేడాదికి 75 శతం ఉంటుంది. ఒకరు పేరుతోనే ఖాతాను తెరవాలి. జాయిర్ అకౌంట్ సౌకర్యం లేదు. మైనర్ అయితే గార్డియన్ డిపాజిట్ చేసుకునే అవకాశం ఉంటుంది.

**- స్కీంలో చేరే విధానం**

మహిళా సమ్మాన్ సేవింగ్స్ స్కీంలో చేరే లబ్ధిదారులు ఆధార్‌కార్డు, పాన్ కార్డు, మూడు పాస్ ఫోటోలు తీసుకుని దగ్గరలో ఉండే పోస్టు ఆఫీసుకు వెళ్లి ఖాతా ప్రారంభించాలి. ఈ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకం కింద డిపాజిట్ చేసిన వారు యేడాది తర్వాత 40 శాతం డబ్బులు ఉపసంహరించుకునే అవకాశం ఉంది. ఒకవేళ డిపాజిట్‌దారులు మృతిచెందితే కారుణ్యం కింద ఖాతా మూసి వేయవచ్చు. ఎవరైనా మృతిచెందితే తదుపరి నామినీకి మొత్తాన్ని చెల్లిస్తారు. అవసరాన్ని బట్టి రెండు శాతం వడ్డీ తగ్గించుకుని 55 శాతం వడ్డీతో ఆరు నెలల తర్వాత ఎప్పుడైనా ఖాతాను మూసి వేయవచ్చు.

**- సుకన్య సమృద్ధి యోజన పథకం...**

సుకన్య సమృద్ధి యోజన పథకంలో చేరేందుకు 10 సంవత్సరాల్లోపు బాలికలు అర్హులు. కనీసం రూ.250 డిపాజిట్‌తో ఆడపిల్ల పుట్టినప్పుడు పోస్టు ఆఫీసులో కాతా తెరిచి ప్రతినెలా కనీసం రూ.100 నుంచి పొదుపు చేస్తే తల్లిదండ్రులకు మొత్తం రూ.18 వేలు 15 సంవత్సరాలు పెడితే వారికి మెచ్చేరిటీగా 21 సంవత్సరాల తర్వాత రూ.53,945 తపాలాశాఖ అందిస్తుంది. ఈ అవకాశాన్ని బాలికలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ అధికారులు కోరుతున్నారు. ఈ పథకంపై గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు సిద్ధం కలెక్టర్ రంజిత్ బాషా

**: ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష**

**కర్నూలు, జనవరి 16, ప్రభాతవార్త :**

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జాతీయ పతాకావిష్కరణ, బ్యారికేడింగ్, వైట్ వాష్ వంటి ఏర్పాట్లతో పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ ను వేడుకలకు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు..అలాగే స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని, సీటింగ్ తదితర ఏర్పాట్లను చేయాలని కర్నూలు ఆర్డీవో ను ఆదేశించారు ..ఎక్కువ సేపు పిల్లలు ఎండలో నిలబడకుండా 30 నుండి 45 నిమిషాల లోపు సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డి ఈ ఓ ను ఆదేశించారు.. అన్ని శాఖల నుండి ప్రభుత్వ పథకాల వివరాలను క్రోడీకరించి సందేశాన్ని రూపొందించాలని, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ సమాచార శాఖ అధికారిని ఆదేశించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తున్న వారికి ప్రశంసా పత్రాలు అందజేసేందుకు సిఫార్సు చెయ్యాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలును ప్రతిబింబిస్తూ శకటాలు, స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.



సమావేశంలో ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బనగానపల్లె షాదిఖానా భవన నిర్మాణ పనులను.. పునః ప్రారంభించిన మంత్రి బీసీ

- సీఎం చంద్రబాబు మంత్రి ఫరూక్ సహకారంతో కోటి రూపాయలతో షాదిఖానా నిర్మాణం
- తొమ్మిది నెలల్లో షాదిఖానా నిర్మాణం పూర్తి చేస్తాం
- వైకాపా నాయకులు కక్షసాధింపు చర్యల్లో భాగంగా షాదిఖానాను నిలిపివేశారు
- వక్ఫ్‌బోర్డు ఆస్తులను ఎవరు ఆక్రమించినా ఉపేక్షించేదిలేదు



**బనగానపల్లెరూరల్, జనవరి16, ప్రభాతవార్త:**

బనగానపల్లెలో ముస్లిం మైనార్టీ సోదరుల కోసం షాదిఖానా భవన నిర్మాణ పనులను పునఃప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణంలో పాతబస్టాండ్ వద్ద గతంలో ప్రారంభించి అసంపూర్తిగా వదిలేసిన షాదిఖానా పనులను గురువారం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పునఃప్రారంభించారు. ఈ మేరకు రాబోయే తొమ్మిది నెలల కాలంలోనే ఈ షాదిఖానా భవన నిర్మాణాన్ని పూర్తిచేసి బనగానపల్లె మైనార్టీ సోదరులకు అంకితం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ గత తేదేపా హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్‌ల ఆశీస్సులతో పేద, మధ్య తరగతి ముస్లిం మైనార్టీలు వివాహాలు జరుపుకునేందుకు వీలుగా బనగానపల్లెలో షాదిఖానా నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. మైనార్టీ ప్రజానీకం ఎక్కువ గల ఈ ప్రాంతంలో షాదిఖానా ఏర్పాటు చేస్తే వారికి ఉపయోగకరంగా ఉంటుందన్న ఆలోచనతో ఈ నిర్మాణం కోసం ప్రభుత్వ నిధులు రూ.కోటి విడుదల చేసి పనులు ప్రారంభించామన్నారు. అదే విధంగా దీనికి అదనంగా తన సొంత నిధులను రూ.30లక్షల మేర షాదిఖానా కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు. అయితే ఆ తరువాత ప్రభుత్వం మారడంతో గత వైకాపా ప్రభుత్వంలో నాటి స్థానిక ఎమ్మెల్యే ముస్లిం మైనార్టీ సోదరులకు కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ నిర్మాణం ముందుకు తీసుకువెళ్లకుండా అడ్డుకోవడం జరిగిందన్నారు. నాడు సరైన సమయంలో నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడంతో నేడు ఈ భవన నిర్మాణానికి అదనంగా మరో రూ.20లక్షలు భారం పడే అవకాశం ఉందన్నారు. వారి కక్షసాధింపు చర్యల వల్ల తన సొంత నిధులు రూ.30లక్షలు వృధా కావడంతోపాటు ఇప్పుడు అదనంగా మరో రూ.20లక్షలు ప్రజాధనం ఖర్చు చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. ముస్లిం సోదరులు ముఖ్యంగా నిరుపేద, మధ్య తరగతి వారు ఇళ్ల వద్ద పెళ్లిళ్లు చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని కాబట్టి షాదిఖానా నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని తాను గతంలో కూడా అనేకమార్లు చెప్పినా వారు పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ సహకారంతో సకల సదుపాయాలతో ఈ షాదిఖానా నిర్మాణానికి తిరిగి నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఇక్కడ వక్ఫ్‌బోర్డు ఆస్తులు 1.17 ఎకరాల భూమి ఉందని, ఇందులో అన్యాక్రాంతమైన, ఆక్రమణలకు పాల్పడిన వారి పై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ నాయకులు రాయలసీమ సలాం, ఇస్మాయిల్ ఖాన్, టిప్‌టాప్ కలాం, సంఘం హోటల్ హైదర్, అహమ్మద్ ఉసేన్, నియాజీ ఉసేన్, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 7వ రోజు పోలీసు కానిస్టేబుల్ పరీక్షలు.

**: మెయిన్స్‌కు 229మంది అభ్యర్థులు ఎంపిక**

**కర్నూలు, జనవరి 16, ప్రభాతవార్త :**

పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపీ ఎస్పీ రెండవ బెటాలియన్ లో 7 వ రోజు దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ దేహాదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపియస్ గారు దగ్గరుండి పర్యవేక్షించారు. గురువారం 600 మంది అభ్యర్థులను పిలిచారు. 320 మంది అభ్యర్థులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 251 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగు పరీక్షలో 154 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాంగ్ జంప్ లో 225 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్ (ఫైనల్) పరీక్షకు 7 వ రోజు 229 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.



## ఏపీలో నామినేటెడ్.. పదవుల జాతర..?

**: నామినేటెడ్ పోస్టుల విభజనకు మూడవ లిస్టు రెడీ ?**
**: కార్పొరేషన్ చైర్మన్ ల ఏ బి కేటగిరీల విభజనపై విమర్శలు**
**: బి కేటగిరి డైరెక్టర్లకు వేతనం తేల్చకపోవడంతో నిరసనగలం**

**నంద్యాల, జనవరి 16, ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది నామినేటెడ్ పదవులకు రెండు కేటగిరీలుగా విభజన చేసింది. దీనిపై కార్యకర్తల్లో నిరసన విమర్శలు వెల్లువెత్తుచున్నాయి? అన్ని కార్పరేషన్‌ను ఒకటిగా చూడకుండా ఏ బి అంటు విభజన చేయడము ఏమిటనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రెండు విడతలుగా మూడు పార్టీలకు చెందిన వారికి నిమినెటెడ్ పదువులు ఖరారు చేశారు. మూడవ జాబితాపైన కసరత్తు తుది దవకు చేరిందని తెలుస్తోంది. ఇదే సమయంలో పోస్టులు దక్కించుకునక్న వారికి వేతనాలు ఖరారు చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంపై పోస్టులు దక్కించుకున్న వారిలో బిన్నాబిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో కూటమి ప్రభుత్వం మూడవ విడత నామినెటెడ్ పదవులలిస్టు ప్రకటనకు సిద్దం అవుతోంది. ఈ పోస్టుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కార్పరేషన్ చైర్మనులు కార్పరేషన్ డైరెక్టర్లు బోర్డులను రెండు కెటగిరీలు వర్గీకరించింది. ప్రభుత్వ నిర్ణయంలో బాగగం యాదవ పద్మశాలీ కార్పరేషన్‌లను రాజమండ్రి అన్నమయ్య, అర్బన్ డేవలప్‌మెంట్ కార్పరేషన్‌ను ఏ కెటగిరీలో చేర్చారు. మిగిలిన కుల కార్పరేషన్‌లు అర్బన్ డెవలప్‌మెంటు అథార్టిలను బి కెటగిరీలో చేర్చడం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అర్‌టిసి జోన్ చైర్మన్‌లను కూడా ఏ కెటగిరి కింద ప్రభుత్వం చేర్చింది. జీతభత్యాలు ఏ కెటగిరి నిమినెటెడ్ చైర్మన్‌లకు నెలకు రూ 1.25లక్షలుగా వేతనము నిర్ణయించారు. అలవెన్సులు సహా సిబ్బంది నియమాపకము వారి జీతభత్యాలుమొత్తంమీద నెలకు రూ 2,77500 డ్రా చేసుకునే అవకాశము కల్పించింది. బి కెటగిరీ చైర్మనులు బోర్డు చైర్మన్‌లకు నెలకు వేతనం రూ 60000వేలు నిర్ణయించారు. అలవెన్సులు సిబ్బంది జీతభత్యాలతో కలిపి మొత్తం మీద రూ 139500 నెలకు డ్రా చేసుకునే అవకాశమును కల్పించారు. ఏ కెటగిరిగా పేర్కొన్న విబాగాల్లో డైరెక్లర్లుగా నియమించిన వారికి నెలకు రూ 20000 వేతనమునిర్ణయించింది. బి కెటగిరి డైరెక్టర్లుకు నెలకు ఎంత అనే విషయంపై ప్రభుత్వం వెల్లడించ లేదు.

**మూడవ జాబితా రెడీ?**

ఇదే సమయంలో మూడో విడత జాబితాపైన మూడు పార్టీల నుంచి పలువురుఅవలు పెట్టుకున్నారు. ఇప్పటికే ఈ లిస్టుపైన దాదాపు క్లారిటికి వచ్చారు. ఎమ్మెల్ఎ సీట్లు త్యాగం చేసిన వారికిఈ లిస్టులో ప్రాదాన్య ఇవ్వనున్నట్లు సమాచారము. మూడో లిస్టులో కుల సంఘాలతో పాటు కీలకమైన అర్‌టిఐ చైర్మనులు ఎపిపియస్‌సి డైరెక్టరులు ప్రేస్ అకాడమి యస్‌విబిసి చానల్ చైర్మన్‌లు డిజిటల్ కార్పరేషన్‌తో సహాపలు సంస్థల డైరెక్టర్లును ఖరారు చేయనున్నారు. సంక్రాంతి వేళ ఈజాబితా విడుదల చేస్తారని తొలుత బాదించినా మరికొంత సమయం తీసుకొనే అవకాశము కనిపిస్తోంది. ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులో ఏ, బి కేటగిరి వారీగా

## రోడ్డు పక్కన అక్రమ కట్టడాలు తొలగించారు

- మట్టి కుప్పలు అలాగే వదిలేశారు...
- ఇబ్బందులు పడుతున్న పాదచారులు, వాహనదారులు



**ఆదోనిలీగల్, జనవరి16, ప్రభాతవార్త;** పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రధాన రోడ్లలో రోడ్డుకు ఇరువైపులా కాలువల పక్కన నిర్మించిన అక్రమ కట్టడాలను మున్సిపాలిటీ అధికారులు తొలగించారు. కానీ తొలగించిన మట్టి కుప్పలు మాత్రం రోడ్ల మీద అలాగే వదిలేసి వెళ్లిపోయారు. దీంతో పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. అంతేగాకుండా దుకాణాలు నడుపుతున్న వ్యాపారస్థులు కూడా ఆ మట్టికుప్పలతో ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని పీఎన్ రోడ్డులో ప్రధాన దుకాణాల ముందు మున్సిపాలిటీ అధికారులు అక్రమ నిర్మాణాలు తొలగించి, సంబంధించిన మట్టి కుప్పలను అలాగే వదిలేశారు. వారం రోజులు గగడిచినా ఆ మట్టి కుప్పలను తొలగించి సుదూర ప్రాంతాలకు తరలించిన దాఖలాలు లేవు. అసలు ఆదోని రోడ్లు ఇరుకు రోడ్లుగా పేరుగాంచాయి. ఉన్న రోడ్లను ఇరువైపులా ఉన్న దుకాణదారులు చిన్నగా కబ్జా చేస్తే చివరకు మిగిలేది ఏమిటని ప్రజలుప్రపశ్నిస్తున్నారు. తూతూ మంత్రంగా ఆగమేఘాల మీద పాలకుల ఆదేశాల మేరకు మున్సిపాలిటీ అధికారులు చర్యలు చేపట్టారు. ఎంతవరకు బాగుంది. చేసే పని చివరిదాకా సంపూర్ణంగా పూర్తి చేస్తే బాగుంటుంది అని వ్యాపారస్థులు చర్చించుకుంటున్నారు. ఇలాగే ఎన్నో ప్రాంతాల్లో కూడా రోడ్లు వెడల్పుకు శ్రీకారం చుట్టి అరకొరగా పనులు చేపట్టిన దాఖలాలు ఎన్నెన్నో ఉన్నాయి. ఇప్పటికైనా మున్సిపాలిటీ సంబంధిత అధికారులు డ్రెయినేజీల మీద నిర్మించిన అక్రమ కట్టడాలు తొలగించే దిశలో కృషి చేసి ప్రజల బాగోగులను చూడాల్సిన బాధ్యత ఉంది. పేరుకే ఆదోని రెండో ముంబాయిగా అని, అధికారుల అలసత్వం, పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆదోని రోడ్లు అంతంతగానే ఉన్నాయి. అభివృద్ధి మాత్రం ఎక్కడా కనిపించడం లేదన్న ఆరోపణలు, విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీ సంబంధిత కమిషనర్ ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులకు సక్రమంగా పనులు చేపట్టాలని సూచించాల్సిన అవసరం ఉంది. రోడ్లపై పడేసిన కుప్పలను త్వరగా తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## దాడిలో టిడిపి నాయకుడు మృతి



**చిప్పగిరి, జనవరి 16, ప్రభాతవార్త:** చిప్పగిరి మండలం బంటనహాల్ గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కాజీపురం రామాంజనేయులు గురువారం మృతిచెం దాడు. సోమవారం బంటనహాల్ గ్రామంలో టిడిపి నాయకుడు రామాంజనేయులు ఇంటిపై అదే గ్రామానికి చెందిన తలారి సూరితో పాటు ఏడుమంది కారంపొడి చల్లి, గడ్డపారలు, వేటకొడవళ్లతో ఉదయం 8గంటలకు దాడి చేసి తీవ్ర గాయాలు చేసినట్లు మృతుని బంధువులు విలేకర్లకు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రామాంజనేయులును ఆయన బంధువులు గుంతకల్ హాస్పిటల్‌కు అనంతపురం హాస్పిటల్‌కు కర్నూలు హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. గురువారం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. టిడిపి నాయకుడు రామాంజనేయులు ప్రత్యర్థులు చేసిన దాడిలో దెబ్బలకు కోలుకోలేక కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చనిపోయినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

## విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టకుండ అవమానం..!



**కర్నూలు, జనవరి 16, ప్రభాతవార్త:** కర్నూలు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెడతామని గత పాలకులు అధికారికంగా ప్రకటించి పేరు పెట్టకుండ అవమానించారని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓర్వకల్లు దగ్గర గల కర్నూలు విమానాశ్రయంకు ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టించేలా కృషి చేయాలన్నారు. ఏపి రెడ్డి సంక్షేమం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ 2019లో ముఖ్యమంత్రి హోదాలో కర్నూలులో విమానాశ్రయ ప్రారంభోత్సవం సందర్భంగా నారా చంద్రబాబునాయుడుకి ఓర్వకల్లులో ప్రారంభమవుతున్న విమానాశ్రయమునకు బ్రిటీష్ వారిని ఎదిరించిన పాలేగాడు, ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని కోరినట్లు తెలిపారు. గత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలు విమానాశ్రయ పున:ప్రారంభోత్సవంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెడుతున్నామని స్వయంగా ప్రకటించిన సందర్భంలో రాష్ట్రప్రజలు, దేశభక్తులు, రాయలసీమ ప్రాంత వాసులందరు హర్షం వ్యక్తం చేసి సంబరాలు చేసుకున్నారన్నారు. అయితే ప్రకటించి మూడేళ్లు కావస్తున్నా కర్నూలు విమానాశ్రయంకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును పెట్టకపోవడాన్ని అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, సంబంధిత కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు దృష్టికి తీసుకెళ్లి కర్నూలు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపి రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు ప్రతాప్‌రెడ్డి, బివి సుబ్బారెడ్డి, రాజారెడ్డి, రంగారెడ్డి, మీనాక్షిరెడ్డి, జ్యోతిరెడ్డి, కోట్ల తిమ్మారెడ్డి, సంపతి తారకేశ్వర్‌రెడ్డి, వెంకట తిమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బైరెడ్డి నవీన్‌రెడ్డి, కత్తి రాజశేఖర్‌రెడ్డి, బైరెడ్డి దినేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాయి అభయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ కృష్ణారెడ్డిని సస్పెండ్ చేయండ

:- తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసిన బసలదొడ్డి గ్రామస్తులు



**పెద్దకడుబూరు, జనవరి 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో షాపునెంబర్-13 డీలర్‌గా కొనసాగుతున్న కృష్ణారెడ్డిని సస్పెండ్ చేయాలని బసలదొడ్డి గ్రామస్తులు హనుమయ్య, అయ్యప్ప, అంజినయ్య, భీమయ్య, రమేష్, రామాంజనే యులుతో పాటు మరో 20మంది గ్రామస్తులు తహశీల్దార్ శ్రీనాథ్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రేషన్ డీలర్‌గా పనిచేస్తున్న కృష్ణారెడ్డి గ్రామస్తులకు నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయకుండ పక్కదారి పట్టిస్తున్నారని ఈ విషయమై పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అలాగే ఇటీవల రెవెన్యూ అధికారులు కృష్ణారెడ్డి రేషన్‌షాపును తనిఖీ చేయగా 2కి ్వంటాళ్ల బియ్యం, చక్కెర వ్యత్యాసం ఉండడం వలన డీలర్‌పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. డీలర్ అక్రమాలను పరిగణలోకి తీసుకుని అతనిపై చర్యలు తీసుకుని పేదప్రజలకు న్యాయం చేయాలని తహశీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రతి నెల పంపిణీ చేసే నిత్యావసర సరుకులు ప్రజలకు పూర్తిస్థాయిలో అందడం లేదని ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని లేకపోతే ఆదోని సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్‌లకు ఫిర్యాదు చేస్తామన్నారు. బసలదొడ్డి గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీలర్‌పై విచారణ చేపట్టి చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం



**రుద్రవరం, జనవరి 16, ప్రభాతవార్తః** నిరక్షరాస్యులుగా ఉన్న మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వధ్యేయమని డిపిఎం సురేష్ అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో పొదుపు సంఘాల మహిళలు, మహిళా వాలంటీర్లలతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిపిఎం సురేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు అధిక శాతం నిరక్షరాస్యులు కావడంతో వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల ద్వారా రాత్రిబడి నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు మహిళలకు వెలుసుబాటు ఉన్న సమయంలో రాత్రి బడి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక మహిళా వాలింటర్ 10 మంది మహిళలకు అక్షరభ్యాసం నేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇలా మహిళలకు అక్షరాభ్యాసం నేర్పడం వల్ల మహిళలు తమ జీవనోపాధిలో సమాజంలో ఎంతనడవడికతో ముందుకు సాగవచ్చున్నారు. ఈకార్యక్రమంలో సిసిలు, జయగోపాల్, పుల్లయ్య, రాధ రాణి, విఓఏలు, వెలుగు సిబ్బంది ఉన్నారు.

## శ్రీగిరిలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలుకు పూర్ణహుతి



**శ్రీశైలంప్రాజేక్టు, జనవరి16, ప్రభాతవార్త:** మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకోని పంచాహ్నికదీక్షతో ఏడు రోజులపాటు నిర్వహింపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో ఆరవ రోజున శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు నిర్వహిం చబడ్డాయి. ఈ పూజల్లో శ్రీశైలం దేవస్థానం ఈఓ ఎం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండిం తులు పాల్గోన్నారు. తరువాత శ్రీస్వామివారి యాగశాలలో శ్రీచండీశ్వరస్వామివారికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం పూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం, మహదాశీర్వచనం జరిపించబడ్డాయి. పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు, పలు సుగంధద్రవ్యాలు, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా సమరి ్పంచి యాగపూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది. అనంతరం వసంతోత్సవం జరిపించబడింది. వసంతోత్సవం తరువాత చండీశ్వరస్వామికి సరస్వి పుష్కరిణిలో శాస్త్రోక్తంగా అవబృధస్నానం నిర్వహించబడింది. సదస్యం నాగవల్లి:-సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో భాగంగానే సాయంకాలం స్వామిఅమ్మవార్ల నిత్యకల్యాణ మండపంలో సదస్యం మరియు నాగవల్లి కార్యక్రమాలు జరిపించబడ్డాయి. సదస్యం కార్యక్రమంలో వేదపండితులచే వేదస్వస్తి, నిర్వహించబడింది. నాగవల్లి కార్యక్రమంలో సంక్రాంతి పర్వదినాన్న కల్యాణోత్సవం జరిపించబడిన అమ్మవారికి ఆగమశాస్త్రం సంప్రదాయం మేరకు మెట్టెలు, నల్లపూసలను సమర్పించబడ్డాయి. ధ్వజావరోహణ:-బ్రహ్మోత్సవాలలో భాగంగా సాయంకాలం ధ్వజావరోహణ కార్యక్రమం జరిపించబడింది. ఈ ధ్వజావరోహణ కార్యక్రమంలో ఉత్సవాల మొదటిరో జున బ్రహ్మోత్సవ ప్రారంభ సూచకంగా ఆలయ ధ్వజస్తంభంపై అవిస్కరింపజేసిన ధ్వజపటం అవరోహణ చేయబడింది.

## ఎంపిడిఓ కార్యాలయం అటెండర్ మృతి

**జూపాడుబంగ్లా, జనవరి 16, ప్రభాతవార్త:** జూపాడుబంగ్లా మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అటెండర్ పవన్‌కుమార్ యాదవ్ బుధవారం రాత్రి అకస్మికంగా మృతి చెందినట్లుగా ఎంపిడిఓ గోపికృష్ణ తెలిపారు. పవన్‌కుమార్‌యాదవ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని కోలుకోలేక మృతి చెందినట్లుగా ఆయన తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుబూతిని తెలిపారు.

## సంక్రాంతి బ్రహ్మోత్సవాల సందర్బంగా వేద శ్రవణం




**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి16, ప్రభాతవార్త:** సంక్రాంతి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారంనాడు వేదశ్రవణం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా సేవలన్నీ పరిపూర్ణంగా జరిపించాలనే భావనతో ఈ వేద శ్రవణ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. దేవస్థానం వేదపండితులతో పాటు పలు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన 32 మంది వేదపండితులు కూడా పాల్గోని వేదపారయణం చేయడం జరిగింది. ముందుగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచనమండపంలో అర్చకస్వాములు, వేదపండితులు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతిపూజ జరిపించబడింది. అనంతరం జరిగిన ఋత్విగ్వరణ కార్యక్రమంలో వేదపండితులకు నూతన వస్త్రాలు అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎం. శ్రీనివాసరావు, సంబందిత సిబ్బంది పాల్గోన్నారు. తరువాత అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేదపఠన కార్యక్రమం జరిపించబడింది. దాదాపు మూడు గంటలపాలు నిరంతరాయంగా ఈ వేదపారాయణాలు కొనాసాగాయి. కాగా సాయంకాలం సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో బాగంగా నిర్వహించిన సదస్యం కార్యక్రమంలో కూడా వేదపారాయణలు కొనసాగాయి. దేవస్థానం వేదపండితులతో పాటు కార్యక్రమానికి విచ్చేసిన వేదపండితులందరు కూడా స్వామిఅమ్మవార్ల కైంకర్యంగా ఘనస్వస్తి నిర్వహించారు. సుమారు రెండు గంటలపాటు ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

## సిపిఐ (ఎం.ఎల్)లిబరేషన్ ఆధ్వర్యంలో పోటీలు



**నందికొట్కూరు, జనవరి 16, ప్రభాతవార్త :** సంక్రాంతి, కనుమ పండుగ ముగింపు సంధర్భంగా సిపిఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, మహిళలు ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి లిబరేషన్ పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు గుజ్జుల గౌరీశ్వర్‌నాయుడు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రజా సమస్యలపై పోరాటాలే కాదు సాంప్రదాయ పండుగలకు ఇలాంటి ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించడం హర్షనీయమని వారు తెలిపారు. అనంతరం వారు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, మల్లేశ్వరమ్మ, కార్మీక సంఘం నాయకులు షేక్షావలి, రామకృష్ణ, బాస్కర్‌గౌడ్, వడ్డేరాజు, లక్ష్మన్న, వాల్మీకి సంఘం నాయకులు రవికుమార్, ఉపేంద్రనాయుడు, లెక్చరర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహణ కల్పించండి



**నంద్యాల, జనవరి 16, ప్రబాతవార్త ప్రతినిధి:** రోడ్డు భద్రతపై ప్రయాణికుల కు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అ శాఖ అధికారులకు సూచించారు. గురువారము కలెక్ట్టరు తన చాంబరులో జాతీయరోడ్డు భద్రత వారోత్సవాల కరపత్రాలను ప్లెక్సిలను బ్యానర్లను అవిస్కరించాగరు. ఈ సందరర్బ మయుగా కలెక్టరు మాట్లాడుతూ ఈనెల 16నుండి వచ్చే నెల 15 వరకు నిర్వమించే రోడ్డు భద్రత వారోత్సవాలోబాగంగా సంబందిత శాఖల అదికారులు వాహణ చోదకులు కరపజలు ,విద్యార్థులు బాగస్వాములను చేసి రహదారిభద్రతలో తీసుకోవాల్సిన అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. జాతీయ రాష్ట్ర రహదారులకు సంబందించిన బ్లాక్ స్పాట్ గుర్తించి క్లియర్ చేయడముతో పాటు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి వివరించాలన్నారు. మోటారు సైకిల్ నడునుతున్నప్పుడు హెల్మెట్‌ను దరించడము హెల్మెట్‌యొక్క ప్రాదారన్యతను తెలియజేయడము అలాగే కారులో ప్రయానిస్తున్నపుడు సీట్‌బెల్టును దరించడమయు దాని యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించడము అలాగే మద్యం సేవించి వాహనాలను నడపడము వలన జరిగే అనర్థాలను వివరించి వాటికి సంబందించిన అవగాహణ కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టరు అదేశించారు

## ఆటల పోటీలే గ్రామ ఐక్యతకు గుర్తు

**కొత్తపల్లె, జనవరి 16, ప్రభాతవార్తః** గ్రామాల్లో నిర్వహించే ఆటల పోటీలే గ్రామ ఐక్యతకు గుర్తు అని ఎమ్మెల్యే జయసూర్య, నంద్యాల పార్లమెంటు టిడిపి బాధ్యులు మాండ్ర శివానందరెడ్డి అన్నారు. గురువారం తాండవ మల్లేశ్వరస్వామి తిరునాల సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి కబడీ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి, నాయకులు నాగేశ్వరయాదవ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్వేట మహోత్సవం



**కొత్తపల్లె, జనవరి 16, ప్రభాతవార్తః** పార్వేట మహోత్సవం సందర్భంగా కొత్తపల్లెలో గురువారం పార్వేట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మల్లేశ్వరునిపై దేవతామూర్తులను ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వేట మహోత్సవంలో కొత్తపల్లె గ్రామానికి చెందిన శివ అనే యువకుడు పట్టుకొని విజేతగా నిలిచారు. గ్రామ సర్పంచ్ బుర్రబోయిన లక్ష్మీదేవి, బుర్రబోయిన మోహన్ యాదవ్ చేతులమీదుగా మూడు తులాల వెండి బహుమతిగా అందజేశారు. ఆయన ఆలయ కమిటీ చైర్మన్ సభ్యుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి సత్కరించారు. ఊరేగింపులో పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు



**వెల్దుర్తి, జనవరి16, ప్రభాతవార్త:** వెల్దుర్తి పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణలో తమ మిత్రుడు గంగ స్మారకార్థం ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను సురేష్11 టీమ్, ఎస్ఎస్‌సి 2000-01 బ్యాచ్‌ల ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెల్దుర్తిఏఎస్సై శివరామిరెడ్డి హాజరై రిబ్బన్ కట్‌చేసి పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఏఎస్సై టాస్ వేసి పోటీలలో తను కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ. 20వేలు, రెండో బహుమతి రూ. 10వేలు నగదును ఇవ్వనున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై శివరామిరెడ్డి, హెడ్‌కానిస్టేబుల్స్ నరసింహాయాదవ్, శ్రీను, ఆర్గనైజర్స్ శ్రీనివాసులు, సుమన్, రాహుల్, అనూప్, సూరి, ముత్యాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రమాదాల చట్టాలపై అవగాహన కల్పించుకోండి

**రోడ్డు భద్రత మాసోత్సవాలు ప్రారంభం**
**లైసెన్సు లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతే భారీ మూల్యం**
**రోడ్డు ప్రమాదాలు నివారించడంలో ఆర్‌టిసి డ్రైవర్ల సమాచారం కీలకం**
**ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎ.సత్యనారాయరెడ్డి**



**ఆత్మకూరు, జనవరి16, ప్రభాతవార్త:** రోడ్డు భద్రత ప్రమాదాల చట్టాలపై వాహనదారులు అవగాహన కల్పించుకోవడంలో ముందుండాలని ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎ.సత్యనారాయణరెడ్డి, ఆత్మకూరు ఆర్‌టిసి డిపో మేనేజర్ వినయ్‌కుమార్ లు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఆర్‌టిసి డిపో ఆవరణంలో రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమాని ప్రారంభించారు. ముందుగా డిపో మేనేజర్ ఆర్‌టిఓను ఘనంగా పూలపుష్పంతో ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంవిఐ మాట్లాడుతూ అతివేగం ప్రాణానికి ప్రమాదం అంటూ సూచించారు. రోడ్డు ప్రమాదాలు ఆత్మకూరు ప్రాంతంలో చాల వరకు నివారించడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు హెల్మెంట్, లైసెన్సు లేకుండా రోడ్డుపై వాహనాలు నడిపితే బారీ మూల్యం చెల్లించక తప్పదన్నారు. ప్రస్తుతం ఆత్మకూరు రవాణశాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆటో డ్రైవర్లు, అధికంగా ప్రయాణికులను పరిమితి మించి ఆటోలో తీసుకెళ్తూ జరీమాన విదించక తప్పదని తెలియజేశారు. ప్రతి వాహనదారునికి తప్పని సరిగ్గా ఇన్సురేన్సు లైసెన్సు, వాహనానికి సంబందించిన రికార్డులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సెల్‌పోన్, మద్యం సేవించి వాహనాలు నడుపుతే చర్యలు తప్పవన్నారు. పిల్లలకు ద్విచక్రవాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఆర్‌టిసి డ్రైవర్లు రోడ్డు ప్రమాదాల నివారణపై కీలకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి డ్రైవర్లు, గ్యారేజ్ మెకానిక్‌లు, ద్విచక్ర వాహనదారులు, తదితరులు పాల్గోనా ్నరు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధి వార్త



**రుద్రవరం, జనవరి 16, ప్రభాతవార్తః** ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా వార్త దినపత్రిక పనిచేస్తుందని ఎంపీడిఓ భాగ్యలక్ష్మి మండల టిడిపి కన్వీనర్ ఎల్వి రంగనాయకులు శెట్టి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 2025 వార్త నూతన క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వార్తరంగంలో అనేక పత్రికలు పోటీపడుతూ తమవార్త కథనాలకు ప్రజలకు చేరవేస్తున్నాయన్నారు. ఇదే కోవలో అనేక సంవత్సరాల నుంచి వార్త దినపత్రిక కూడ ముందుకు సాగుతుందన్నారు. వార్త పత్రిక మరింత అభివృద్ధికి రావాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా ఎస్సీసెల్ కార్యదర్శి రాజరావు, మజ్జిగ చంద్రయాదవ్, పిఆర్ ఏఈ కమాల్ సాహెబ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సుబ్రమణ్యం, ఉపాధి ఏపీఓ ప్రతాప్, ఈసి సుబ్బన్న, బోయ బాలు తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## కనకాద్రిపల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**కొలిమిగుండ్ల, జనవరి16, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారిణి జ్యోతి మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ శాంతి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిణి జ్యోతి మాట్లాడుతూ రైతులు పంటల సాగులో వ్యవసాయాధికారుల సూచనలను, సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఆమె తెలిపారు. పంటల సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రి ఎరువుల వాడకాన్ని పెంచాలని ఆమె సూచించారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకుని పంటల దిగుబడిని పెంచుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు వి.ఆర్.లక్ష్మిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టి.వెంకటమల్లారెడ్డి, సర్పంచ్ శివశంకర్, ఎస్.పెద్దపెద్దిరెడ్డి, వి.చిన్నరామిరెడ్డి, ఉపసర్పంచ్ రామలక్ష్మన్న, ఎంపిటిసి పెద్దన్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి మహిళా ఓప్ కబడీ పోటీలలో ప్రథమస్థానంలో నిలిచిన ఎపి స్కై కబడీజట్టు



**పగిడ్యాల, జనవరి 16,ప్రభాతవార్త** : నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం తూర్పు ప్రాతకోటలో వెలిసిన శ్రీగంగా పార్వతి సమేత నాగేశ్వరస్వాములవారి సంక్రాంతి తిరుణాల సందర్భంగా జాతీయ స్థాయి మహిళా ఓపన్ కబడీ పోటీలను ఎపి హైకోర్టు న్యాయమూర్తి హరినాథ్‌రెడి ప్రారంభించారు. గెలుపొందిన కబడీ జట్ల వివరాలు నిర్వాహకులు గురువారం వివరించారు. ఈ పోటీలలో ప్రథమస్థానంలో ఏపి స్కైకబడీ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో హర్యాన జట్టు కైవసంచేసుకుంది. మూడవస్థానాన్ని శ్రీకాకుళం జట్టు నిలిచింది. నాల్గవస్థానంలో తమిళనాడు, ఐదవస్థానంలో ధర్మవరం జట్లు నిలిచింది. ఆవరస్థానంలో హిందూపురం జట్టు నిలిచింది. ప్రథమ నగదు బహుమతి రూ. 40వేలు, రెండవ బహుమతి రూ. 30వేలు, మూడవ బహుమతి రూ. 20వేలు, నాల్గవ బహుమతి రూ. 10వేలు, ఐదవ బహుమతి రూ. 6వేలు, ఆరవ బహుమతి రూ. 4వేలు విజేతలైన కబడీ జట్లకు దాతలు నంద్యాల పార్లమెంటు టిడిపి పార్లమెంటు ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టల శేషమ్మ, టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కడియం వెంకటేశ్వర్లు యాదవ్, జాకీర్‌హుసేన్, ఆలయ కమిటీ సభ్యులు చిలకల శంకరెడ్డి, అంబటిమోక్షేశ్వరరెడ్డి, హుసేన్‌సాహెబ్, పోలా శివారెడ్డి, చిలకల వివేక్‌వర్ధన్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి
## చిన్నహ్యాట శేషగిరికి కేటాయించాలి..

:- హెబ్బటం గ్రామ టిడిపి నాయకులు,దళిత నేతలు



**హొళగుంద,జనవరి 16,ప్రభాతవార్త:** ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవికి చిన్నహ్యాట శేషగిరికి కేటాయించాలని హెబ్బటం గ్రామ టిడిపి నాయకులు చిన్న నాగయ్య,యూనిట్ ఇంచార్జ్ సవారప్ప, మాలమహానాడు మాజీ మండల అధ్యక్షులు బి మల్లికార్జున,టిడిపి బూత్ ఇంచార్జ్ గోపాల్‌లు డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి ఎస్‌సి రిజర్వుడు చేసినందుకు తెదేపా అధిష్టానానికి ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు. గత 30సం॥లుగా తెదేపా పార్టీ అభ్యున్నతికై అహర్నిషలు పాటుపడుతున్న హొళగుంద మండలానికి చెందిన రాష్ట్ర దళిత నాయకులు,టిడిపి సీనియర్ నేత చిన్నహ్యాట శేషగిరికి మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి ఇవ్వాలన్నారు. ఆలూరు నియోజకవర్గంలో అపార అనుభవం ఉన్న దళిత నాయకుడుగా, విద్యావంతుడుగా,తాలుక ప్రజలకు సుపరిచితుడన్నారు. కచ్చితమైన మాటతత్వం, ప్రజాపక్షం నిలుస్తూ న్యాయం జరిగేలా పనిచేసే మంచి పట్టున్న సీనియర్ నేతగా గుర్తింపు పొందారన్నారు. అలాగే టిడిపిలో క్రియాశీలక సభ్యులుగా చేరి మండల,తాలుక స్థాయి నేతలతో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ పరిశీలకులుగా రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలందించారన్నారు. ఆలూరు నియోజకవర్గంలో ఎన్నడూ ఏ పదవిని ఆశించకుండ తెదేపా పార్టీ సమిష్టి సాధికారతకై రాజీలేని సేవలను అందిస్తూ పార్టీ విజయమే ప్రథమ లక్ష్యంగా 30ఏళ్లుగా తెదేపా అభ్యర్థులు విజయానికై విశేషంగా కృషి చేయడంతో పాటు మంత్రాలయం,బనగానపల్లె లాంటి నియోజకవర్గాలలో టిడిపి తరుపున ఎన్నికల సమన్వయకర్తగా వ్యవహరించి తన కార్యదక్షతను నిరూపించుకున్నారన్నారు.పార్టీ ఆదేశానుసారం విశేషంగా కృషి చేసి నియోజకవర్గ స్థాయి నేతగా ఉన్న చిన్నహ్యాట శేషగిరికి ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి కృష్ణ,షేక్షావలి,శేఖర్, గాదిలింగ,రంగప్ప, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి16 ,ప్రభాతవార్త:** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)గురువారంనాడు శ్రీనటరాజ కళాక్షేత్రం ఒంగోలు వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గణపతి ప్రార్థన, శివతాండవం,శివశివశంఖరా,శివహోం,లింగాష్టకం,కాలభైరవాష్టకం తదితర అష్టకాలకు, గీతాలకు నాగచరిత్ర,భవ్యశ్రీ,రూపాలహరి,సుష్మ,హరిక,తేజ,అక్షిత,తనూజా తదితరులునృత్యప్రదర్శన చేసారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ,బుర్రకథ,సం ప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం,భక్తి రంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# సంక్షేమం,అభివృద్ధి టిడిపితోనే సాధ్యం..



**తుగ్గలి,జనవరి 16,ప్రభాతవార్త:** సంక్షేమం,అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,బోరబండ తిమ్మగురుడు,పక్కీరప్ప స్వామి,ఆలయ కమిటీ చైర్మన్ అప్ప వేణులు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందన్నారు. గతంలో వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండ పేదలను వేధించడమే లక్ష్యంగా పనిచేసిందన్నారు. ప్రజా సంక్షేమం,గ్రామాల అభివృద్ధి జరగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను త్వరలో నెరవేర్చనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు నీలా ప్రసాద్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఈశ్వరయ్య, పోస్టమెన్ వెంకటేష్,టైలర్ కంబగిరి,అప్పా జగన్‌మోహన్ రాయల్,ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్‌తో పాటు మరింత మంది నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నహ్యాట శేషగిరికి ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని ఇవ్వాలి..

:- తెదేపా యువ నాయకుడు చిన్నహ్యాట ప్రకాష్,సీనియర్ నాయకుడు దేవరాజ్



**ఆలూరు,జనవరి 16,ప్రభాతవార్త;** ఆలూరు నియోజకవర్గ తెదేపా రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరికి ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని ఇవ్వాలని తెదేపా యువ నాయకుడు చిన్నహ్యాట ప్రకాష్,సీనియర్ నాయకుడు దేవరాజ్‌లు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి ఎస్‌సి రిజర్వుడు చేసినందుకు ముందుగా తెదేపా జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. తెదేపాలో గత 25సం॥ల నుండి క్రియాశీలకంగా పనిచేస్తూ తాను అంచలంచెలుగా ఎదుగుతూ నేడు రాష్ట్రస్థాయిలో రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ ఆలూరు నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో మరియు స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్‌లు,ఎంపిటిసిలను,జడ్‌పిటిసిలను కూడా ఏకగ్రీవం చేసిన ఘనత చిన్నహ్యాట శేషగిరికే దక్కుతుందన్నారు. తెదేపాలో కల్మషం లేని విద్యావంతులు ప్రతిమండలానికి సుపరిచితుడు ఈయనకు ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని కల్పిస్తే ఆలూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి మార్కెట్‌యార్డు అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత శేషగిరి తీసుకుంటారన్నారు. ముఖ్యంగా హొళగుంద మండలానికి సముచిత న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని ఎందుకంటే ఈ మండలం కర్ణాటక సరిహద్దులో కలిగి ఉందని ఈ మండలానికి సరైన గుర్తింపు లేక రాజకీయంగా,ఆర్థికంగా వెనుకబడిన మండలమని కావున శేషగిరికి మార్కెట్‌యార్డు పదవి కల్పిస్తే ఆలూరును సస్యశ్యామలం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు ముద్దప్ప,సిహెచ్ యల్లప్ప,రాజు,మహేష్,గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## ఏపిజీబి బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలి




**దేవనకొండ,జనవరి 16,ప్రభాతవార్త:** ఏపిజీబి బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలని సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏపిజీబీ బ్యాంక్ ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యులు అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీరశేఖర్,యూసుఫ్‌భాషలు మాట్లాడుతూ నేటి ఏపిజీబీ గతంలో రాయలసీమ గ్రామీణ బ్యాంకుగా ఈ ప్రాంత ప్రజల జీవన విధానంతో మమేకమైందని ఈ ప్రాంత ఆర్థిక ప్రజల ఆర్థిక అవసరాలు జీవన ప్రమాణాలు పెంచడంలో కీలకపాత్ర పోషించిందన్నారు. ఏపిజీబీ ప్రధాన కార్యాలయంలో కడప నుండి తరలించే ప్రతిపాదనను ప్రభుత్వాలు విరమించుకోవాలని ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వాలు మసలుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు,ప్రజాసంఘాల నాయకులు నాగేష్,బలరాముడు, రాము,మహేష్, వీరాంజనేయులు,ఆయా గ్రామాల ప్రజానీకం పాల్గొన్నారు.

# త్వరలోనే బిఎస్ఎన్ఎల్ 4జి.సేవలు నల్లమల ప్రజలకు అందుబాటులోకి




**ఆత్మకూరు,జనవరి16,ప్రభాతవార్త:** నల్లమలలో నివశించే ప్రజలకు విస్తృతంగా బిఎస్ఎన్ఎల్ టెలికామ్ సేవలను అందించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని టెలికామ్ ఆడ్వైజర్ మెంబరు మోమిన్ గౌస్‌లాజం అన్నారు. గురువారం ఉమ్మడి జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో పలు కీలకమైన అంశాలను చర్చించడం జరిగింది. శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు ప్రాంతంలోని వెంకటాపురం, కరివేన, వడ్లరామాపురంతో పాటు మరో గ్రామాలకు బిఎస్ఎన్ఎల్ నూతన టవర్లు కావాలని ప్రతిపాదనలు అందించిన్నట్లు తెలిపారు. మొత్తం 5 గ్రామాలకు ఇవ్వగా అందులో 3 గ్రామాలకు మాత్రమే బిఎస్ఎన్ఎల్ టవర్లు మంజూరైన్నట్లు తెలిపారు. త్వరలోనే బిఎస్ఎన్ఎల్ 4జి సేవలను కొనసాగించే విదంగా సమీక్ష సమావేశంలో కమిటి తిర్మాణం చేయడం జరిగిందని వివరించారు. టెక్నాలజి పరంగా కొత్తకొత్త తరహాలో బిఎస్ఎన్ఎల్ ఆఫర్ ధరలతో కష్టమరులకు అందించే విదంగా చర్చించి టెలికామ్ సర్వీసు అభివృద్ధికి మరింత కృషి చేస్తామని టెలికామ్ ఆడ్వైజర్ మెంబరు మోమిన్ గౌస్‌లాజం తెలియజేశారు.

# మరికాంబాదేవి దేవర మహోత్సవంలో పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకులు

- టీడీపీ నాయకులను సన్మానించిన ప్రజలు, అభిమానులు



**కౌతాళంరూరల్, జనవరి16, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగిలో గురువారం జరిగిన మరికాంబాదేవి దేవర మహోత్సవంలో మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య, ఎన్.రఘునాథ్‌రెడ్డి, పల్లెపాడు నాయకులు పాల్గొన్నారు. వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ ముఖ్య నాయకులు సొట్టయ్య నాయకులను ఘనంగా పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం సొట్టయ్య ఇంట్లో ఏర్పాటు చేసిన విందులో పాల్గొనినాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, అయ్యన్న, జ్ఞానేష్, పట్టాభి, సుబ్రహ్మణ్యంరాజు, కౌతాళం మండల జనసేన నాయకులు రామాంజనేయులు, నర్సా రెడ్డి, వీరారెడ్డి, నరసింహులు, హరివిలి వీరేష్, ఉప్పలపాటి అర్జున్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కురువలు అన్ని రంగాల్లో రాణించాలి...

- కురువ సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కె.రంగస్వామి
- కురువ సంఘం డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరణ



**గడివేముల, జనవరి16, ప్రభాతవార్త:** కురువల కులస్థులు ఉన్నత చదువులు చదివి సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని కురువల సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కె.రంగస్వామి పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రమైన గడివేములలో కురువ సంఘం డైరీ, క్యాలెండర్‌ను కురువ కులస్థుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురువ కులస్థులు అనాదిగా గొర్రెలు, మేకలు మేపుకుంటూ కొండలు గుట్టల్లో తిరుగుతూ సంచార జీవనం గడిపేవారని ఆయన గుర్తు చేశారు. నేటి సమాజంలో ప్రస్తుత కురువ కులస్థుల యువతీ, యువకులు చదువుకు ప్రాధాన్యత ఇచ్చి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. నేటి రాజకీయ పార్టీలు కురువ కులస్థుల ఐక్యతను గుర్తించి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెంది ఉన్న కొంతమంది కురువ కులస్థుల యువతను చట్టసభల్లో రాణించేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. కురువల కులస్థుల ఐక్యతకు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు నిదర్శనమని చెప్పారు. అలాగే కురువ కులస్థుల మహిళ అయిన సవితమ్మకు మంత్రి పదవి ఇచ్చి కురువల ఐక్యతను టీడీపీ పార్టీ గుర్తించిందన్నారు. యువకులస్థులు ఒకరిపై ఒకరు బేధాభిప్రాయాలు లేకుండా తమ కులమంతా ఒక్కటే అని చాటి చెప్పేవిధంగా రాజకీయ పార్టీలు గుర్తించేలా ప్రతి కురువ కులస్థుడు గమనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం కురువ సత్రం కోశాధికారి వెంకటేశ్వర్లు, కురువ సంఘం నాయకులు బాలతిమ్మయ్య, బిలకలగూడూరు గ్రామానికి చెందిన ఎం.శ్రీనివాసులు, టక్కు సుబ్బరాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు లక్ష విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి16,ప్రభాతవార్త:**శ్రీశైలం మహాపుణ్య క్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన వితరణ పథకంనకు గురువారంనాడు తూర్పు గోదావరి జిల్లా కాకినాడ వాస్తవ్యులు ఇ.రాధకృష్ణ అనుదాత రూ.1,00,116/-ల విరాళమును పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు అందజేసారు.విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## ఆలూరు చెరువును ఆక్రమణదారుల నుండి కాపాడండి

:- సిపిఎం ప్రాంతీయ కన్వీనర్ హనుమంతు



**ఆలూరు,జనవరి 16,ప్రభాతవార్త:** ఆలూరు చెరువును ఆక్రమణదారుల నుండి కాపాడాలని సిపిఎం ప్రాంతీయ కన్వీనర్ హనుమంతు,నాయకులు మైనా,షాకీర్‌లు మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులను కోరారు. గురువారం ఆలూరు చెరువును వారు సందర్శించి మాట్లాడుతూ సర్వేనెంబర్ 748విస్తీర్ణం 155.73 ఎకరాల ఆలూరు చెరువును ఆక్రమణదారుల నుండి కాపాడాలని కోరారు. ఆలూరు గ్రామ ప్రజల అవసరాల కోసం పశువులకు తాగునీరు,ప్రజలు వాడుకోవడానికి భూగర్బ జలాలు పెరగడానికి 400ఎకరాల సాగునీటి కోసం మన పూర్వికులు మంచి ఉద్దేశ్యంతో సర్వేనెంబర్ 748లో 155.73ఎకరాల భూమిని కేటాయిం చారన్నారు. ఇంతపెద్ద చెరువు ఆలూరు నియోజకవర్గంలో ఎక్కడ కూడా లేదన్నారు. అయితే ఈ చెరువు గత 25సం॥ల క్రితం వరకు చెరువు కింద 300ఎకరాల భూమి ఉండేదని వర్షాలు రాకపోవడం చెరువు నీరు రాకపోవడం వల్ల,ఖాళీ స్థలం ఎక్కువగా ఉండడం వల్ల,గ్రామం పక్కనే ఉండడం వల్ల అక్రమార్కుల కన్ను చెరువు మీద పడిందన్నారు. చెరువు ఇష్టానుసారంగా కబ్జాలకు గురవుతుందని అనేకమార్లు రెవెన్యూ,ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఏ ఒక్కరు కూడా పట్టించుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆలూరు చెరువును ఆక్రమణదారుల నుండి కాపాడాలని వారు మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులను కోరుతూ వినతిపత్రం అందచేశారు. వారితో పాటు క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్లలో క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం




**కొలిమిగుండ్ల, జనవరి16, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో రామ్‌కో సిమెంట్ యాజమాన్యం ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆదేశాల మేరకు క్షయ వ్యాధి నిర్మూలన దిశగా ప్రచార కార్యక్రమంలో భాగంగా రామ్‌కో సిమెంట్ యాజమాన్యం వారు గురువారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ శశిధర్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో 141మంది గ్రామ ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారు. రోగులకు రెండు నెలలకు సరిపడా మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు డాక్టర్ తెలిపారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సి న పలు జాగ్రత్తలను రోగులకు సూచించారు. వ్యాధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైన్స్ జీఎం అజ్మల్ అహమ్మద్, మైన్స్ డీఎం జియాలజీ నాయుడు, నరేష్, రామ్‌కో సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యాలు పదిలం

:- మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్



**హొళగుంద,జనవరి 16,ప్రభాతవార్త:** తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయని హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, సర్పంచ్ చలవాది రంగమ్మలు అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే గ్రామంలో పారిశుద్యం లోపిస్తే పంచాయతీ అధికారులను సంప్రదించాలన్నారు. గ్రామంలో తాగునీరు,వీధిలైట్లు,డ్రైనేజీ సమస్య, పైపులైన్ లీకేజీలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా తేరుబజార్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు తేరుబజార్‌లో చెత్తను వేస్తున్నారని దీంతో పందులు,పశువులు చేరి చెల్లాచెదురు చేయడంతో దుర్వాసన వెదజల్లుతుందన్నారు. దీంతో తేరుబజారులో తిరిగే ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని కావున ప్రజలు తేరబజార్‌లో చెత్తను వేయకుండ తడి,పొడి చెత్త ట్రాక్టర్లు,ఆటోలు వస్తున్నాయని అందులో పారవేయాలని సూచించారు.

# రసవత్తరంగా దేశపు ఎద్దులబండ లాగుడు పోటీలు



**తుగ్గలి,జనవరి 16,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పర్లపల్లె గ్రామంలో శ్రీశ్రీశ్రీ మౌలాలి స్వామి ఉరుసు సందర్భంగా గురువారం దేశపు ఎద్దుల బండలాగుడు పోటీలు గ్రామపెద్దల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బండలాగుడు పోటీలను శాలివాహన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జడ్‌పి చైర్మన్ బత్తిన వెంకటరాముడు,బోడబండ తిమ్మగురుడు,పక్కీరప్ప స్వామి,ఆలయ కమిటీ చైర్మన్ అప్పావేణు,పోస్టమాస్టర్ అప్పా వెంకటేష్‌లు ప్రారంభించారు. ఎడ్ల బండలాగుడు పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,బంధువులు వేలాదిమంది ప్రజలు తరలివచ్చారు. ప్రజలు,ఎద్దుల యజమానులు పోటీలు చూసి కేకలు వేస్తూ ప్రజలను ఉత్సాహపరుస్తూ బండలాగుడు పోటీలను కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలాలి స్వామి ఉరుసు పర్వదినం పురస్కరించుకుని వచ్చిన భక్తులకు,బంధువులకు వినోదం కలిగించేందుకు గ్రామస్తులు బండలాగుడు పోటీలను చక్కగా నిర్వహించారని అన్నారు. ఈ పోటీలలో మొదటి విజేతైన వృషభ యజమానులకు రూ.30వేలు నగదును స్థానిక పోస్టమాస్టర్ అప్పా వెంకటేష్ కుమారుడు అప్పా జగన్‌మోహన్ రాయల్,రెండవ విజేతకు రూ.20వేలును పి మనోహర్,కె రంగముని,వి లాల్ స్వామి,చిన్న,జొన్నగిరి హనుమన్నలు,మూడో బహుమతి రూ.15వేలును చిప్పగిరి వి మహేష్‌లు,నాలుగో బహుమతి రూ.10వేలును ట్రాక్టర్ షేక్ హుస్సేన్ పీరాలు,ఐదో బహుమతి రూ.5వేలును జిగ్నే ప్రియాంకలు అందివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ కార్యకర్త సుధాకర్‌రెడ్డి,మాజీ సర్పంచ్‌లు బిసి వెంకటస్వామి,శ్రీనివాస్‌గౌడ్,టిడిపి నాయకులు నీలా ప్రసాదు, ఈశ్వరయ్య, మనోహర్,ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్,విద్యాకమిటీ చైర్మన్ కంబగిరి,విఆర్‌ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురిపై హత్యాయత్నం కేసు కొట్టివేత..!

:- జడ్జి ముందు తనవాదనలు వినిపించిన అడ్వకేట్ టి మధుసూదన్



**ఆదోని అర్బన్,జనవరి 16,ప్రభాతవార్త:** కౌతాళం మండలంలోని వీర్లదిన్నె గ్రామంలో 2014లో జరిగిన దాడి కేసులో అప్పట్లో నలుగురిపై ఐపిసి 307,354,506,509,ఆర్/డబ్ల్యు34ఐపిసి సెక్షన్‌ల కింద నమోదైన కేసును కొట్టివేస్తూ ఆదోని అసిస్టెంట్ సెషన్స్ జడ్జి యజ్ఞ నారాయణ గురువారం తీర్పు చెప్పారు. ఈ కేసులోని నింధితుల తరుపున అడ్వకేట్ టి మధుసూదన్ వారి వాదనలు వినిపించగా అది విన్న అసిస్టెంట్ సెషన్స్ జడ్జి యజ్ఞ నారాయణ ఈ కేసులో సాక్ష్యాధారాలు రుజువు కానందువల్ల నలుగురిని నిర్ధోషులుగా బాపురం మోహన్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి, నాగరాజు కాడప్పలను నిర్ధారించి కేసును కొట్టివేస్తున్నట్లు తీర్పు ఇవ్వడం జరిగింది. 2014లో కౌతాళం పోలీస్‌స్టేషన్ పరిధిలోని వీర్లదిన్నె గ్రామంలో లక్ష్మీదేవి అనే మహిళలపై దాడి జరిగిందని అప్పట్లో కేసు నమోదైంది. ఈ సందర్భంగా అడ్వకేట్ టి మధుసూదన్‌ను వారి బృందం నిర్ధోషులు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు శాలువా,పూలమాలతో సన్మానించి వారి అభిమానాన్ని చాటుకున్నారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635, Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Ginger (Rio-de- Janeiro), Turmeric (Wayanad), Buckwheat(local), Cowpea(local), Rajma (local) and Dhaincha (local) Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 18.01.2025, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our **website www.indiaseeds.com.** Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 25.01.2025 till 14.00 hrs. and the date of opening technical bid is 25.01.2025 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg/NSC-HYD/2024-25/
Date: 16.01.2025

Regional Manager
National Seeds Corporation
Secunderabad

# ఊరూరా.. మద్యం ఇస్తున్నారూ.. ఉచిత ఇసుకను ఇవ్వరేం..?

**- మండల మీట్‌లో అధికారులను సూటిగా ప్రశ్నించిన సభ్యులు**
**- గైర్హాజరైన ఎక్సైజ్,నీటి పారుదల,వ్యవసాయ అధికారులు**




**కోడుమూరు,జనవరి 16, ప్రభాతవార్త :**
ఊరూరా .. మద్యం ఇస్తున్నారు కానీ ... కూటమి ప్రభుత్వం అందించే ఉచిత ఇసుకను ఎందుకు ఇవ్వరని మండల సభ్యులు అధికారులను సూటిగా ప్రశ్నించారు. ఎప్పుడు కావాలంటే అప్పుడు కోరిన వారికి కోరుకున్నంత మద్యంను బెల్టు షాపుల ద్వారా అందించే వారిపై మొక్కుబడిగా కూడా వాటిపై దాడులు చేసి వాటిని అరికట్టి వారిపై కేసులు నమోదు చేయడానికి సాహసం చేయరూ.. కానీ ఇంటి నిర్మాణాలకు ఇసుకను తెచ్చుకుంటే వారిపై కేసులు నమోదు చేయడం ఎంత వరకు సమంజస మన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి మండల అధ్యక్షురాలు రూతమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గౌరవ సభ్యులంతా అందని ఉచిత ఇసుకపై అధికారులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తెచ్చారు. కూటమి ప్రభుత్వం అందించే ఉచిత ఇసుక విధానాలను ఎక్కడ అమలు చేస్తున్నారని కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి,ప్యాలకుర్తి ఎంపిటీసీ సభ్యులు సంజప్పలు ప్రశ్నించారు. ఇసుకను ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఉచిత ఇసుకను అందిస్తామని అధికారులు సూచిస్తున్నారు కానీ ఆన్‌లైన్ చేసుకున్న వారికి ఇసుకను ఎక్కడి నుంచి తెచ్చుకోవాలని మండిపడ్డారు. ఇంటి నిర్మాణాలు చేసుకునే వారు ఇసుకను తెచ్చుకుంటే వారిపై అపరాధ రుసుంను వసూలు చేయడం ఏమిటన్నారు. అంతే గాక ఆన్‌లైన్ చేసుకోవడానికి ఏఅధికారి దగ్గరకు వెళ్లాలని కూడా అధికారులతో వారి సమస్యలను వెల్లడించారు. ఈ విషయంపై తమకు తక్షణమే సమాధానం ఇవ్వాలని సభ్యులంతా పట్టుబట్టారు. ఈ మేరకు స్పందించిన కోడుమూరు డిప్యూటీ తాహశీల్దార్ రామాంజినేయులు మాట్లాడుతూ ఉచిత ఇసుక పేరుతో కొంత మంది అక్రమ వ్యాపారాలు చేయడం వల్ల ఇసుక విధానాలను దెబ్బతీశారన్నారు. అందుకే ఇంటి నిర్మాణాలు చేసుకునే వారు తప్పని సరిగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఇసుకకు అనుమతి ఇస్తున్నామన్నారు. అయితే ఈ ఇసుకపై నాలుగు శాఖల అధికారుల పర్యవేక్షణలతో ఇసుక విధానాలను అమలు చేస్తున్నామన్నారు. వెంటనే ఇసుక కావాలనుకునే అర్హులైన వారందరికీ ఇసుకను అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారుల సూచనల మేరకు సమీక్షలు జరిపి వీలైనంత లోపు ఉచిత ఇసుకను అందించేందుకు చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాముడు, ఎన్‌ఆర్‌జిఎస్ అధికారి మోదీన్,ఆర్‌డబ్ల్యుఎస్ ఎ.ఇ ప్రసాద్,అంగన్‌వాడీ అధికారి వరలక్ష్మీ,మండల ఇంజనీర్ గంగరాజు,ఎంఇవో తైమూర్‌భాష,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటీసీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సమావేశానికి హాజరు కానీ వ్యవసాయ అధికారులు,ఎక్సైజ్ శాఖ,నీటిపారుదలశాఖ అధికారుల గైర్హాజర్ అయిన వారిపై శాఖా పరమైన నోటీసులు ఇవ్వాలని కోరం సభ్యులు అధికారులు తీర్మాణం చేయాలని సూచించారు.

# అంతరాష్ట్రస్థాయి 6పళ్ళ వృషభరాజుమల బలప్రదర్శన పోటీలను ప్రారంభించిన ఎంఎల్‌ఏ జయసూర్య

**: ప్రథమ స్థానంలో నిలిచిన రామచంద్రారెడ్డి వృషభరాజములు**



**పగిడ్యాల, జనవరి 16,ప్రభాతవార్త**
నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో వెలిసిన శ్రీకాశీవిశ్వేశ్వర, శ్రీనందీశ్వరస్వాములవారల సంక్రాంతి తిరుణాల సందర్భంగా గురువారం ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య, మాండ్ర సురేంద్రానథ్‌రెడ్డిలు అంతరాష్ట్రస్థాయి 6 పళ్ళ వృషభరాజముల బలప్రదర్శన పోటీలను ప్రారంభించారు. 15 నిముషాలలో నాగర్ కర్నూలు జిల్లా రాయవరం లింగాలకు చెందిన రామచంద్రారెడ్డి వృషభరాజములు 4555 అడుగుల దూరం బండను లాగి ప్రథమస్థానంలో నిలిచాయి. రెండవ స్థానంలో నంద్యాల జిల్లా కలుగొట్ల రమేష్ నాయుడుకు చెందిన వృషభరాజములు 3852 అడుగుల దూరం లాగి రెండవ స్థానాన్ని కైవసం చేసుకొన్నాయి. డోన్ మండలం మల్యాల షేక్ మైహిమున్నాకు చెందిన వృషభరాజములు 3751 అడుగుల దూరం లాగి మూడవ స్థానంలో నిలిచాయి.
నంద్యాల మండలం బల్లలాపురం కొలిమి యోగేశ్వరవాల్మీకి చెందిన వృషభరాజములు 3539 అడుగుల దూరం లాగి నాల్గవస్థానంలో నిలిచాయి. మిదుతూరు స్థాయినిక్షిత్ వృషభరాజములు 3500 అడుగుల దూరం లాగాయి, అదేవిధంగా నొస్సం కొనిదేల హరినాథ్‌రెడ్డికి చెందిన వృషభరాజములు 3500 అడుగులదూరం లాగాయి రెండు దూరాలు సమానంగా వచ్చాయి. మొదటి బహమతి రూ. 40వేలు, రెండ బహుమతి రూ. 30వేలు, మూడవ బహుమతి రూ. 20వేలు, నాల్గవ బహుమతి రూ. 10వేలు ఐదవ బహుమతి ఒక దూరం లాగడంతో వృషభరాజముల యజమానులకు ఒక్కక్కరికి రూ. 7500లు చొప్పున నగదు బహుమతులు దాతలు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీనివాసలు నాయుడు, డాక్టర్ శ్రీనివాసులు, యర్రం వెంకటరెడ్డి, ఆర్గనైజర్లు, బళ్ళారి శ్రీనివాసులు నాయుడు, బాలీశ్వరగౌడు, మిద్దెబాబు, డి.అజీం,ఊటమల్ల గురెడ్డి, దత్త పుత్రుడు, వ్యాఖ్యాతలుగా వాడాల రామనాయుడు, ఎస్.అబ్దుల్ కలాం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

**- విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు**
**- నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్**



**గడివేముల, జనవరి16, ప్రభాతవార్త;**
రెవెన్యూశాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ పరమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని నంద్యాల ఆర్డీఓ సి.విశ్వనాథ్ అన్నారు. ఈ మేరకు గురువారం గడివేముల తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్, ఉప తహసీల్దార్, సర్వేయర్స్, వీఆర్వోలు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు, రీ సర్వే గ్రామసభలు, పీజీఆర్‌ఎస్‌లలో వచ్చిన అర్జీలను విచారించి త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. వివిధ సమస్యలపై కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల అధికారులు మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరమణ, డిప్యూటీ తహసీల్దార్ కె.హరికృష్ణ, రెవెన్యూశాఖ అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా అహోబిలేషుని పార్వేట ఉత్సవాలు

**- బాచెపల్లెలో ఉత్సవమూర్తులకు పూజలు**



**ఆళ్లగడ్డ, జనవరి 16, ప్రభాతవార్త;**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. మకర సంక్రాంతి నాడు ఎగువ అహోబిలంలో కొలువైన శ్రీజ్వాల నరసింహస్వామి ఊరేగింపుగా దిగువ అహోబిలానికి వచ్చి చేరుకున్నారు. బుధవారం ఉదయం జ్వాలా నరసింహస్వామి, శ్రీ ప్రహ్లాదవరదస్వాములకు ఆలయ ప్రధాన అర్చకులు, అర్చక బృందం వేదమంత్రాల మధ్య పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా ఆలంకరించి పూజలు నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య పార్వేట ఉత్సవ పల్లకి బయలుదేరకముందు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రముఖులు, భక్తులు భక్తితో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు మాట్లాడుతూ శ్రీజ్వాలా నరసింహస్వామి ప్రహ్లాద వరదస్వాములు మార్చి మాసంలో బ్రహ్మోత్సవాల్లో జరిగే వారి వారి కళ్యాణోత్సవాలకు భక్తులను స్వయంగా ఆహ్వానించేందుకు ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని మూడు మండలాల్లో 45 రోజుల పాటు 33 గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో ఏర్పాటు అయిన అయా తెలుపులపై ఆశీనులై భక్తుల నుండి విశేషంగా పూజలు అందుకుంటారన్నారు. ఫిబ్రవరి 28న తెల్లవారుజామున పార్వేట ఉత్సవాలుముగించుకొని అహోబిలేషురులు ఇవరువురు అహోబిలం క్షేత్రం చేరుకుంటారని ఆయన తెలిపారు. గురువారం శ్రీలక్ష్మీనరసింహస్వామి పార్వేటలో భాగంగా మొదటిగా బాచేపల్లె గ్రామంలో పార్వేట ఉత్సవమూర్తులు శ్రీజ్వాలనరసింహస్వామి, శ్రీప్రహ్లాదవరదస్వామి భక్తుల నుంచి ప్రతి తెరుపు వద్ద ప్రత్యేక పూజలు అందుకున్నారు. ముందుగా స్వామికి పూజా కంకార్యలకు ప్రతి గ్రామంలో ఒక బావి లేదా కోనేరు ఉండేవి కానీ అవన్ని శిథిలావస్థలో ఉండడంలో బాచేపల్లె గ్రామంలో కృష్ణాలయంలో ఒక నూతన బావి పుణ్యవహానం చేసి ఆ నీటితో ప్రసాదం చేశారు. ఇదే మిగతా 32 గ్రామాల్లో అమలులోకి రావాలని పూజారులు కోరారు.



# రహదారి భద్రత పై.. అవగాహన

**: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సమీక్ష**



**కర్నూలు, జనవరి 16, ప్రభాతవార్త :**
రహదారి భద్రత పై వాహదారులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు 2025 కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా వాహనదారులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వామ్యం చేసి రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదని, మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమని, వాహనదారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమని వాహనదారులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించాలన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణించరాదని తెలియజేయాలన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులకు సంబంధించిన బ్లాక్ స్పాట్స్ గుర్తించి క్లియర్ చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, ఉప రవాణా కమీషనర్ శాంతకుమారి, డీఆర్‌ఓ వెంకట నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడు పెళ్లి ఇంట్లో.. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అనుచరుల వీరంగం

**- డ్రోన్ కెమెరాతో మంత్రి ఇంటిని షూట్ చేస్తున్నారన్న ఉద్దేశ్యంతో డ్రోన్ కెమెరా ధ్వంసం చేసిన టీడీపీ కార్యకర్తలు**
**- దాడికి పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి - మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**




**బనగానపల్లె, జనవరి16, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇంట్లో జరుగుతున్న వివాహ వేడుకల్లో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అనుచరులు వెళ్లి వీరంగం సృష్టించారు. వివరాల మేరకు బుధవారం రాత్రి వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ నాయకుడు అబ్దుల్ ఫైజ్ కుమారుడు వివాహ వేడుకల్లో భాగంగా పెళ్లి వేడుకలను డ్రోన్ కెమెరాతో షూట్ చేస్తుండగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అనుచరులు మంత్రి ఇంటిని షూట్ చేస్తున్నారన్న ఉద్దేశ్యంతో డ్రోన్ కెమెరాను ధ్వంసం చేసి ఆపరేటర్ పై దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి భారీ సంఖ్యలో అనుచరులతో కలిసి స్థానిక స్టేషన్ చేరుకున్నారు. ఈ మేరకు దాడికి పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ వద్ద మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలు పెళ్లిళ్లు చేసుకునేందుకు పర్మిషన్ తీసుకోవాలన్న రూల్ ఏమన్నా ఉందా అని, ఈ ప్రభుత్వంలో పెళ్లిళ్లు చేసుకునేందుకు కూడా ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన అన్నారు. పెళ్లి జరుగుతున్న ఇంట్లో టీడీపీ నాయకులు దౌర్జన్యంగా ప్రవేశించి ముస్లిం మహిళలను బెదిరించి భయభ్రాంతులకు గురిచేయడం సమంజసం కాదన్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన అబ్దుల్ ఫైజ్ కుమారుడితో టీడీపీకి చెందిన అల్తాఫ్ కుమార్తెతోనే వివాహం జరిపిస్తున్నారని మీ పార్టీకి చెందిన నాయకుడి కుమార్తె పెళ్లి వేడుకల్లో ఇలా దాడులు చేయడం టీడీపీ నాయకులకే చెల్లుతుందని ఆయన అన్నారు. రాజకీయాలకు పెళ్లిళ్లకు సంబంధంలేదని పెళ్లి వేడుకల్లో ఎవరైనా పాల్గొనవచ్చనని ఆయన తెలిపారు. ఒకవేళ మంత్రి ఇంటిని డ్రోన్ కెమెరాతో చిత్రీకరించి ఉంటే పరిశీలించి వారి పై కేసులు నమోదు చేయాలే తప్ప ముస్లింల ఇంట్లోకి వెళ్లి దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేయడం మంచి పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. ఈ దాడిలో సుమారు రూ.8లక్షలు విలువ చేసే డ్రోన్ కెమెరాను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. వైసీపీ నాయకుడు అబ్దుల్ ఫైజ్ ఆయన కుటుంబానికి వైసీపీ పార్టీతోపాటు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి భరోసానిచ్చారు. ఈ మేరకు అబ్దుల్ ఫైజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వారి పై చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ హామీ ఇచ్చినట్లు మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది అబ్దుల్ ఫైజ్, అబ్దుల్ ఖైజ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీనియర్స్‌కబాడీ సెలక్షన్స్..

**కర్నూల్ హాస్పిటల్ జనవరి 16**
**ప్రభాతవార్త**
ఈనెల 19వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు. కర్నూల్ అవుట్డోర్ స్టేడియం నందు. సీనియర్ పురుషులు. మహిళలు. జిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్ నిర్వహించబడును. ఆసక్తి గల క్రీడాకారులు. వారి ఆధార్ కార్డు తో పాటు. బరువు 80 కేజీల లోపు. ఉండవలెను.. ఇక్కడ ఎంపికైన వారు. విశాఖపట్నం అనకాపల్లి నందు 2025.జనవరి.నెల 25 నుంచి 27 వరకు రాష్ట్రస్థాయి సీనియర్ కబడి పోటీలు నిర్వహించబడును. ఇట్లు కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ రెడ్డి గారు. కర్నూలు జిల్లా కబాడీ సెక్రెటరీ ఆర్. సుభకర్ గారు ఆధ్వర్యంలో సెలక్షన్ నిర్వహించబడును. సమాచారం కొరకు ఈ కింది.9701012329 నెంబర్ ను. సంప్రదించ వలసిందిగా మనవి.. కర్నూలు జిల్లా కబాడీ అసోసియేషన్ సెక్రెటరీ ఆర్. సుభకర్.కర్నూల్

# టిడిపి సభ్యత్వాలు చేయించిన హనుమంతరావు చౌదరి

**కర్నూల్ హాస్పిటల్ జనవరి 16**
**ప్రభాతవార్త :**
ఈ సందర్భంగా హనుమంతరావు చౌదరిఈరోజు తెలుగుదేశం పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు హనుమంతరావు చౌదరి నగరంలోని రాయల్ టవర్స్ అపార్ట్మెంట్ నందు యునైటెడ్ క్లబ్ మాజీ అధ్యక్షుడు వై రామలింగారెడ్డి వారి కుటుంబ సభ్యులచే ఈరోజు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఇప్పించారు. ఆరోగ్యపరంగా ఇబ్బందులు కలిగినప్పుడు ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఉంటుందని, అటువంటి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు కార్యకర్తల కోసం, ప్రజల కోసం ఎన్నో పథకాలు తీసుక వచ్చి ఆంధ్రదేశాన్ని భారతదేశంలోని ఒక గుర్తింపు రాష్ట్రంగా తెచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగు రాష్ట్రం కోసం తెలుగు ప్రజల కోసం అహర్నిశలు పాటు బడుతూ అమరావతి అభివృద్ధి కొరకు వృద్ధుల కు నాలుగువేల పింఛను ఇస్తున్నటువంటి తెలుగుదేశం పార్టీకి , ప్రభుత్వానికి, మంత్రి టీజీ భరత్ కు మనందరం మద్దతు ఇచ్చి ఇంకా సభ్యత్వం తీసుకొని వారు ఎవరైనా ఉంటే వెంటనే సభ్యత్వం తీసుకోవాలని త్వరలోనే సభ్యత్వం ముగింపు ఉంటుందని తెలుగుదేశం పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పి హనుమంతరావు చౌదరి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో లక్ష్మీ పద్మా చౌదరి,ఈశ్వరయ్య,, వై రామకృష్ణ చౌదరి, కుటుంబ సభ్యులు పాల్గొని సభ్యత్వం తీసుకున్నారు.



# ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఇంపీడెన్స్ ఆడియోమెట్రీ మిషన్ పై అవగాహన

**కర్నూల్ హాస్పిటల్ జనవరి 16 ప్రభాతవార్త :** ఈరోజు ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు అమీలియో హాస్పిటల్ కర్నూలు, డా.లక్ష్మీ ప్రసాద్, మూడు లక్షల 85 వేల రూపాయల విలువ గల వినికిడి పరీక్ష యన్నత్ర) ఇంపీడెన్స్ ఆడియోమెట్రీ మిషన్ ఆసుపత్రికి విరాళంగా అందజేసినట్లు తెలిపారు. ఇంపీడెన్స్ ఆడియోమెట్రీ యంత్రం అనేది నొప్పిలేని, నాన్‌వాసివ్ వినికిడి పరీక్ష చేసే యంత్రం ఇది వివిధ శబ్దాలులను వినగల వ్యక్తి సామర్థ్యాన్ని కొలుస్తుంది అని అన్నారు. రోగులకు వినికిడి లోపం సంభవించిందో లేదో తెలుసుకోవడానికి శస్త్రచికిత్సకు ముందు మరియు తర్వాత వారి వినికిడిని పర్యవేక్షించడానికి ఆడియోమెట్రీ పరీక్ష చేస్తారని అన్నారు. ఆసుపత్రికి వచ్చే సదరం పేషంట్స్ వారికి కూడా ఉపయోగిస్తామని అన్నారు. ఆడియోమెట్రీ పరీక్ష మిషన్ ఇవ్వడానికి ముందు కొచ్చిన డా. లక్ష్మీ ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రిలో ఇఎన్టి విభాగాలకు వీటిని అందించనున్నట్లు తెలియజేశారు. డిప్యూటీ సూపరింటెండెంట్, డా.సీతారామయ్య, సీఎస్ఆర్ఎంఒ, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్,పి.సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, ఇఎన్టి హెచ్ ఓ డి, డా.వీరకుమార్, అసోసియేట్ ప్రొఫెసర్, డా.హరికిరణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.శ్రీదేవి, డా.మమత, మరియు అమీలియో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డా.లక్ష్మీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.



# నిజాలను నిర్భయంగా రాసేది.. 'వార్త'

**: వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించిన మాండ్ర**




**నందికొట్కూరుటౌన్, జనవరి 16, ప్రభాతవార్త :**
నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందు ఉంటూ ప్రజల అదరాభిమానాలు పొందే జాతీయ దినపత్రిక 'వార్త' అని నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలో గురువారం మాండ్ర స్వగృహంలో మాండ్ర శివానందరెడ్డితో పాటు తెదేపా నాయకులు 2025 వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేస్తూ నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తూ వాటికి పరిష్కార మార్గం చూపడంలో వార్త పత్రిక ముందంజలో ఉందన్నారు. ప్రపంచంలో ఏ మూలన ఏ సంఘటన జరిగినా తెల్లారేలోపు అ సంఘటన పూర్వపరాలను ప్రజల కళ్ల ముందు ఉంచడంలో వార్త దిన పత్రిక చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. పల్లె మొదలుకొని పట్టణం వరకు అన్ని విశేషాలను ప్రజల ముందు ఉంచుతుందన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యాపారంతో పాటు అన్ని రంగాలకు సంబంధించిన వివరాలను ఏరోజుకారోజు వార్త దినపత్రిక తెలియజేస్తుందన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ అంశాలను, రాజకీయాల్లో లోపాలను ఎత్తి చూపడంలో వార్త దినపత్రిక పెట్టింది పేరు అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా, ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా వార్త దినపత్రిక ఏనాడు పని చేయలేదన్నది ప్రజలకు తెలిసిన నగ్నసత్యం అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా పార్టీలకతీతంగా ఎక్కడ ప్రజలకు సమస్యలు తలెత్తుతాయో అక్కడ 'వార్త' దినపత్రిక ఉక్కుపాదం మోపుతుందన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయంగా తలెత్తుతున్న పరిణామాలపై నిత్యం విశ్లేషిస్తూ వార్త దినపత్రికలో వచ్చే కథనాలు చాలా అర్థవంతంగా ఉంటాయన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే వార్త దినపత్రిక తెలుగువారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు వార్త రిపోర్టర్లు రామాంజనేయులు, నందవరం చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు మాండ్ర సురేంద్ర నాథరెడ్డి, గుండం మోహన్‌రెడ్డి, గిరీశ్వరరెడ్డి, సహదేవుడు, ఓబుల్‌రెడ్డి, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బేబి కూడా 2025 వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించారు.

